ప్రజల మాట ప్రగతి బాట

# మేడ్చల్ నియోజకవర్గం



పీర్జాదిగూడలో ఇంటింటికి వెళ్లి ఓటర్లకు మ్యానిఫెస్టో అందజేస్తున్న కార్పొరేటర్ అనంతరెడ్డి నాయకులు



నాగారం 14వ వార్డులో కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్. నాయకులు



మేడ్చల్‌లో 8వ వార్డులో ప్రచారం చేస్తున్న చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి వార్డు అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్ తదితరులు

## కాంగ్రెస్‌కు ఓటేస్తే అధోగతే..



మేడ్చల్ మండలంలోని బండమాదారం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి



మేడ్చల్ మండలంలోని పూడూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రజలు, మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

- జోరుగా బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం
- మేడ్చల్ మండలంలోని పలు గ్రామాల్లో మంత్రి మల్లారెడ్డి ప్రచారం
- మంత్రికి పబ్బ తి పడుతున్న జనం

మేడ్చల్, నవంబరు 21: కాంగ్రెస్‌కు ఓటేస్తే అధోగతి పాలు కావాల్సి వస్తుందని మేడ్చల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి, కౌన్సిలర్లు అన్నారు. మేడ్చల్ పట్టణంలోని పలు వార్డుల్లో మంగళవారం మంత్రి మల్లారెడ్డికి మద్దతుగా ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఓటర్లతో మాట్లాడుతూ అభివృద్ధి చేసుకున్న తెలంగాణ కాంగ్రెస్ చేతిలో పెడితే సర్వనాశనం చేస్తారన్నారు. బీఆర్‌ఎస్ అధికారంలోనికి వచ్చిన తర్వాత మేడ్చల్ మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. మంత్రి మల్లారెడ్డి ప్రభుత్వ నిధులతో పాటు సొంత నిధులను సైతం వెచ్చించి, అభివృద్ధి చేస్తున్నారన్నారు. మంత్రి మల్లారెడ్డి భారీ మెజార్టీతో గెలిపించుకొని, అన్ని రంగాల్లో మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని ఓటర్లకు వివరించారు.

### ఘట్‌కేసర్,పోచారం మున్సిపాలిటీల్లో..

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్,పోచారం మున్సిపాలిటీల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రచార జోరు సాగుతు న్నది. పోచారం చైర్మన్ కొండల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి,ఘట్‌కేసర్ చైర్‌పర్సన్ పావనీ జంగయ్య యాదవ్, అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తులు వార్డుల్లో కౌన్సిలర్లు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్నారు. మల్లారెడ్డిని గెలుపించాలని కోరుతున్నారు.

### ఘట్‌కేసర్ మండలంలో..

ఘట్‌కేసర్ రూరల్: బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలోనే కులవృత్తులకు ప్రాధాన్యత లభించిందని మండల బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి అన్నారు. మండల పరిధి అవుషాపూర్‌లో కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు భిక్షపతిగౌడ్, వార్డుసభ్యులు శ్రీనివాస్‌గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో ..

పీర్జాదిగూడ:మేడ్చల్ నియోజకవర్గంబీఆర్‌ఎస్ అభ్యర్థి మంత్రి చామకూర మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కోరారు. మంగళవారం కారొపరేషన్ పరిధి మొదటి డివిజన్ కాలనీల్లో మేయర్, 24వ డివిజన్‌లో కార్పొరేటర్ అనంతరెడ్డి ఇంటింటికీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మ్యానిఫెస్టోను ఓటర్లకు అందజేసి మంత్రి మల్లారెడ్డికి ఓటువేసి మరోసారి గెలిపించాలని అభ్యర్థించారు.కార్యక్రమంలో నాయకులు, మహిళలు, వార్డు కమిటీ సభ్యులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



చామకూర మల్లారెడ్డికి మద్దతుగా కారుగుర్తుకు ఓటేయ్యాలని బోడుప్పల్ 23వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మేయర్ సామల బుచ్చిరెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు



అవుషాపూర్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న మండల బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి తదితరులు



కీసరలో మంత్రి మల్లారెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు



9వ డివిజన్ కార్పొరేటర్ శారదామనోధర్‌రెడ్డి సమక్షంలో జోరుగా ప్రచారం



శ్రీరామ ఆటో యూనియన్ కార్మికులను బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీపీ ఎల్లూభాయిబాబు, సర్పంచ్ కుమార్‌యాదవ్, ఎంపీటీసీ శ్రీనివాస్‌యాదవ్



పోచారంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



రాంపల్లిలో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి బీఆర్‌ఎస్ కరపత్రాలను అందజేస్తున్న రైతు సమన్వయ కమిటీ సభ్యులు గుండి ఆంజయ్య గౌడ్, నేతలు



నాగారం మున్సిపాలిటీ 7వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ సీనియర్ నేత ఆంజనేయులు గౌడ్ (అంజన్న), నాయకులు



పీర్జాదిగూడ 1వ డివిజన్‌లో ఓటర్లకు మ్యానిఫెస్టో అందజేసి ఓటును అభ్యర్థిస్తున్న మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, నాయకులు



మేడ్చల్ పారిశ్రామికవాడలో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ నర్సింహ



అలియాబాద్ గ్రామంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ ఎల్లూభాయిబాబు, డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు



డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహేందర్‌రెడ్డితో కలిసి ఇంటింటా ప్రచారం